# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 12 | 14.09.2025 | ఆదివారం | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# కార్పొరేట్ స్థాయిలో సర్కారీ బడులు

■ సకల సౌకర్యాలతో ప్రత్యేక గుర్తింపు ■ వావిలాల బడుల బాగుపై ప్రత్యేక కథనం

పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి: జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్, ప్రభుత్వ బడుల దాత, అవార్డుల గ్రహీత గంటా రవీందర్ స్వస్థలం కూడా. అంతటి ప్రాధాన్యత ఉన్న ఈ పల్లెలో బడుల బాగు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. వావిలాల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రస్తుతం కార్పొరేటర్ స్థాయిలో ఆయా పాఠశాలలు ఆకట్టుకునేలా తలపిస్తున్నాయి.

## ఒక్కరితో మొదలై.. నేడు సమష్టిగా

వాస్తవానికి సర్కారీ బడుల బాగుకు ముందుగా అడుగు వేసింది మాత్రం మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు గంటా రవీందర్.. 2016లో బడిలో ప్రత్యేకంగా ఓ వేదిక నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆయన ఏకధాటిగా గ్రామంలోని బడుల అభివృద్ధికి చొరవ తీసుకుంటున్నారు. మొదట రవీందర్ ఒక్కరే ముందడుగు వేయగ.. నేడు గ్రామస్తులు కూడా తోడయ్యారు. అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు. దీంతో పాఠశాలలు సుందరంగా మారాయి. సకల సౌకర్యాలు చేరాయి. పట్టణాల్లో ఉండే బడులను వావిలాల పాఠశాలలు తలపిస్తున్నాయి. గోడలపై అందమైన చిత్రాలు, ప్రత్యేక బొమ్మలు ఆకట్టుకునేలా ఉన్నాయి. బడిలో రవీందర్ సార్ సహకారంతో సకల సౌకర్యాలు సమకూరగ.. ప్రత్యేక బల్లాలు, కంప్యూటర్లు, క్రీడా సామాగ్రి, ఏకరూప దుస్తులు దాదాపుగా అన్ని వస్తువులు, సౌకర్యాలు విద్యార్థులకు అందుతున్నాయి. అంతేగాక మలమూత్రశాలలను పునర్ నిర్మించారు. ఆరు నెలలకు ఒకసారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుంటారు. విద్యార్థుల చదువు హాజరు ఇకరాత్ర అంశాలపై చర్చించుకుంటున్నారు. ఈ బడుల బాగు కోసం రవీందర్ సారథ్యంలో సుమారు లక్షల్లో ఖర్చు చేసినట్లు తెలుస్తుంది.

## హెచ్ఎం నరసయ్యతో బాధ్యత!



ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా వావిలాల ఉన్నత పాఠశాలకు వచ్చిన ప్రస్తుత మండల విద్యాధికారి పోతుగంటి నరసయ్య కూడా బడుల అభివృద్ధికి దర్శనికుడు. నిరంతరంగా విద్యార్థుల భవిష్యత్తు.. సర్కారీ పాఠశాల అభివృద్ధికి పాటుపడే ఉపాధ్యాయుడు. రవీందర్ కు ఆయన కూడా తోడుకావడంతో పాఠశాలలు సుందరంగా మారాయి. కార్పొరేట్ స్థాయిలో వస్తువులు సమకూరాయి. పది ఫలితాల్లో విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటీకి కూడా ఎంపికవుతున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడంలో నరసయ్యకు ఎవరు సాటిలేరని చెప్పాలి.

క్రీడారంగంపై

# ప్రత్యేక దృష్టి

■ తెలంగాణ ఖోఖో అసోసియేషన్ చైర్మన్ జంగా

**పాలకుర్తివాణి, జాఫర్‌గఢ్ :** కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తోందని,గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం జఫర్గఢ్ మండలం కోనూరు గ్రామంలో 44వ సబ్ జూనియర్ ఇంటర్ షిప్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలు శనివారం లాంచనంగా ప్రారంభమయ్యాయి. జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.అన్ని జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. పదేళ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు మొండి చేయి చూపిందని,సొంత నిధులు కోట్ల రూపాయలతో క్రీడా రంగాన్ని ప్రోత్సహించానని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎవరు ఊహించని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. క్రీడాకారులనుప్రోత్సహించడమే కాక బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి క్రీడాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని,క్రీడా రంగంలో తెలంగాణను అగ్రభాగాన నిలపాలని అన్నారు. తల్లితండ్రులు కూడా చదువుతోపాటు తమ పిల్లల్ని క్రీడల్లో ప్రోత్సహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు పెద్ద ఎత్తున తరలివచ్చిన క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.





# నాగార్జునసాగర్‌కు వరద

**పాలకుర్తి వాణి, నాగార్జునసాగర్ :** చారిత్రక ప్రాజెక్టు నాగార్జునసాగర్ కు వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షా లతో భారీగా నీరు వచ్చి ప్రాజెక్టులోకి చేరుతుంది. 14 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటిని అధికారులు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కూడా కొనసాగుతోంది.

పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం | 14.09.2025

# విద్యార్థుల అభివృద్ధి కోసం దిక్సూచి..!

- ఉన్నతమైన కేరీర్ కి ఒక మార్గదర్శి
- ప్రతీ రోజూ 30 నిముషాలు దిక్సూచి పిరియడ్
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**పాలకుర్తివాణి, జనగామ ప్రతినిధి :** విద్య అంటే కేవలం పాఠ్యాంశాల బోధన ఒక్కటే కాదని, మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తులో విద్యార్థుల కెరీర్ కి అవసరమయ్యే వివిధ అంశాల్లో పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పిస్తేనే అది సమగ్రమైన విద్య అవుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇందుకు దిక్సూచి అనే కార్యాచరణను రూపొందించి, విద్యార్థులకు అవసరమయ్యే వివిధ ప్రాధాన్యాత అంశాల్లో ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారన్నారు. ప్రాథమిక స్థాయి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు, ప్రతీ రోజు ఒక్కో టాపిక్ పైన అర్ధ గంట సేపు ఈ దిక్సూచి పిరియడ్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నరన్నారు. దిక్సూచిలో పొందుపరిచిన అంశాల వివరాలు కలెక్టర్ మాటల్లోనే : విద్యార్థులకు భవిష్యత్తు లో ఉపయోగపడే నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే పరిచయం చేస్తేనే అది నిజమైన విద్య అవుతుంది. అందుకే "దిక్సూచి" కార్యక్రమాన్ని రూపొందించి దీని ద్వారా విద్యార్థుల కేరీర్ కి అవసరమైన అనేక రంగాలపై అవగాహన కల్పిస్తున్నాం. విద్యా, జ్ఞాన నైపుణ్యాలు, వ్యక్తిగత అభివృద్ధి నైపుణ్యాలు, పౌర & నైతిక నైపుణ్యాలు, సామాజిక నైపుణ్యాలు, కెరీర్ & వృత్తి నైపుణ్యాలు, శారీరక ఆరోగ్య నైపుణ్యాలు, సాంకేతిక & ఆధునిక నైపుణ్యాలపై వివరనాత్మక పరిజ్ఞానాన్ని( వీడియో, ఆడియో, పిడిఎఫ్) పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం దిక్సూచి లాంటి ఒక మార్గదర్శకాన్ని రూపొందించి.. ప్రతిరోజు దానికోసం ప్రత్యేకంగా ఒక పిరియడ్‌ను కేటాయించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపడేలా కృషి చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

---



## జూబ్లీహిల్స్ అభివృద్ధి కార్యక్రమాల్లో పొన్నం ప్రభాకర్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనుల నిర్మాణాలను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం సందర్శించి పరిశీలించారు. ఎర్రగడ్డ డివిజన్ భరత్ నగర్ ఎక్స్ రోడ్డులో 11 పనులకు రూ.294.2 లక్షలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. భరత్ నగర్ ఎక్స్ రోడ్డు, నేతాజీ నగర్, సుల్తాన్ నగర్, ప్రేమ్ నగర్, శంకర్ లాల్ నగర్, రాజీవ్ నగర్ లలో సీసీ రోడ్లు, యూసుఫ్ గూడా డివిజన్ లోని నవోదయ కాలనిలో 7 పనులకు రూ.178.35 లక్షలతో నవోదయ కాలని, మారుతి నగర్, కమలాపురి అనే కాలని, ఇంజనీర్స్ కాలని సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చూశారు. లేబర్ అడ్డా రోడ్డు లో 14 పనులకు 377.35 లక్షలతో LN నగర్, యూసుఫ్ గూడా బస్తీ, శ్రీ కృష్ణనగర్, హైలం కాలని సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని ఉప ఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ఓటర్ల జాబితాను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , GHMC మేయర్ విజయలక్ష్మి గద్వాల్, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్గుత్తా అమిత్ రెడ్డి, తాహెర్ బిన్ అహ్మెద్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ అహ్మాన్, అజహరుద్దీన్, జి.ఎన్. రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ తదితరులు పాల్గొన్నారు.

---

అర్చక ఉద్యోగుల సమస్యలను

## పరిష్కరిస్తా..

**దేవాదాయ ఇంచార్జ్ కమిషనర్ శైలజ రామయ్యర్**

**పాలకుర్తివాణి, పాలకుర్తి :** తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ నూతన ఇంచార్జి కమీషనర్ గా నియామకం అయిన శైలజ రామయ్యర్ ను హైదరాబాదులో దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ డివిఆర్ శర్మ కలిశారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ మాట్లాడుతూ దేవాదాయ శాఖ లో పని చేస్తున్న అర్చక ఉద్యోగుల కు పెన్షన్, హెల్త్ కార్డు అందించాలని,అర్చక ఉద్యోగుల కు పదోన్నతులు కల్పించాలని, తదితర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, భక్తులకు దేవాదాయ శాఖ నుండి మరిన్నీ సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం అని ఇంచార్జి కమీషనర్ శైలజ రామయ్యర్ పేర్కొన్నట్లు ఆయన అన్నారు.




## ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జిల్లా వైద్యశాఖ ఆదేశాలతో వైద్య సిబ్బంది పాలకుర్తిలో ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ముఖ్యంగా జ్వర బాధితులను గుర్తించేందుకు ఏఎన్ఎంలు ఆశాలు డోర్ టు డోర్ సందర్శిస్తున్నారు. ఇంట్లోని సభ్యులకు ఎవరికైనా జ్వరాలు ఉన్నాయా? ఇతరత్రా సంబంధిత అనారోగ్య సమస్యలు ఏమన్నా ఉన్నాయా? అని వివరాలు అడిగి నమోదు చేసుకుంటున్నారు. ఈ సర్వే కొన్నిరోజులు పాటు కొనసాగుతుందని, ప్రజలు సహకరించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి తెలిపారు. కచ్చితత్వంతో కూడిన వివరాలు సిబ్బందికి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం స్రవంతి, ఆశ కార్యకర్తలు వి. సరిత, కే.సరిత పాల్గొన్నారు.

---



## పక్షం పాటు సేవా కార్యక్రమాలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి పట్టణంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో సేవా పక్షం మండల కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని.. పక్షం రోజుల పాటు సేవా కార్యక్రమాలు వీధిగా నిర్వహించాలన్నారు. అలాగే అక్టోబర్ 2 న గాంధీ జయంతి వేడుకలు జరుపాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వినర్ పూసల శ్రీమాన్, జిల్లా నాయకులు కడుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు, సొసైటీ డైరక్టర్ ఈర్ల రాజు, కాసోజు సమ్మయ్య చారి, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మచ్చ సునీల్, బోనగిరి శ్రీనివాస్, వేమునూరి శ్రీనివాస్, కేరళ కర్ణాకర్, చీకుడు అశోక్, ఉపేందర్ చారీ, కాగు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సమీక్ష

**పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఇంచార్జ్ ఝూన్సీ**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ ప్రతినిధి :** రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై టీపీసీసీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జ్లు ఝూన్సి రాజేందర్ రెడ్డి శ్రీ కస్బా శ్రీనివాస్, ప్రొఫెసర్ కత్తి వెంకట్ స్వామి ప్రత్యేక సమావేశం నిర్వహించి, సమీక్షించారు.ఈ సమావేశం ఝూన్సి రెడ్డి నివాసంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఇందులో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించే విధానాలు, బూత్ స్థాయి వరకు పార్టీ శ్రేణులను చురుకుగా పనిచేయించే వ్యూహాలు, స్థానిక సమస్యలను ప్రజల ముందు ఉంచడం, అభ్యర్థి బలాన్ని ప్రజలకు వివరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అలాగే పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి, ప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలనే నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నందున సమిష్టి కృషితో విజయం సాధించగలమని నేతలు నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నేతలు కార్యకర్తలకు హుందాతనంతో పనిచేసి, ప్రజలతో మమేకమై పార్టీ బలాన్ని మరింతగా పెంచాలని పిలుపునిచ్చారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341